## జిల్లాలో జలాలు కాలుష్యం కాకుండా

# నివారణ చర్యలు



**అమలాపురం. నవంబర్ 29.(నవభూమి ప్రతినిధి)** జిల్లాలోని వివిధ మేజర్ డ్రైన్ల నీరు మూలంగా జలాలు కాలుష్యం కాకుండా నివారణ చర్యలు చేపట్టనున్నట్లు కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ సైంటిస్ట్ ఆర్‌ఎస్ రావు కోనసీమ జిల్లా లో నీటి కాలుష్య ప్రమాణాలపై సర్వే కనుగుణంగా రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు మరియు వ్యర్థాల మూలంగా నీటి కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. కూనవరం .పాత అయినవెల్లి. దేవగుప్తం వంటి మేజర్ డ్రైన్లు మూలంగా కాలుష్యం వ్యాప్తి చెందుతుందని వాటి నివారణకు గుజరాత్ తరహా మాదిరిగా టెక్నాలజీతో చర్యలు చేపట్టడానికి యోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అభివృద్ధిని గత ప్రభుత్వం పట్టించుకోలేదు

- మంత్రులు,ఎమ్మెల్యేలతో కలసి ఆర్టీసీని అభివృద్ధి బాటలో నడిపిస్తా
- ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు వచ్చే విధంగా కృషి చేస్తా
- ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి



**నెల్లూరు,నవంబర్ 29, (నవభూమి)::** గత ప్రభుత్వ హయాంలో కనీసం రోడ్లు కూడా మరమ్మతులు చేయలేదని.. గుంతల రోడ్ల వల్ల ఆర్టీసీ బస్సులు ఎంతో దెబ్బతిన్నాయని.. కనీసం ఆర్టిసి అభివృద్ధిని కూడా పట్టించుకోలేదని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మండిపడ్డారు.నెల్లూరు నగరంలోని డిఆర్ ఉత్తం హొటల్లో ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించకుండా నియంతృత్య పాలన కొనసాగించి.. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఆరోపించారు.రోడ్లు అద్వానంగా తయారవడంతో గ్రామీణ ప్రాంతాలలో కనీసం బస్సులు కూడా వెళ్లలేని పరిస్థితి ఉన్నప్పటికీ కనీసం రోడ్లపై ఉన్న గుంతలు కూడా గత ప్రభుత్వం ముయ్యలేదని విమర్శించారు.ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ గా ఇటీవల తను బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు.ఆర్టీసీ అభివృద్ధి,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిగించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నెల్లూరు జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ,ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.అన్ని శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు లాగానే ఆర్టీసీలో పనిచేసి రిటైర్డ్ ఉద్యోగస్తులకు సమయానికి రావాల్సిన ప్రాఫిట్స్,పెన్షన్ సమయానికి రాక సంవత్సరాలపాటు కార్యాలయాల చుట్టూ తిరగటం జరుగుతుందని దాని దృష్టికి వచ్చిందన్నారు.ఇకనుంచి అలా కాకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీధర్,నమామి గంగా రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్,జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ముక్కు రాధాకృష్ణ గౌడ్,గిరి కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.






## సైబర్ నేరాలపై ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

- అపరిచితులకు మీ వ్యక్తి గత వివరాలు ఇచ్చి మోసపోవద్దు
- కోసిగిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు ◆ సిఐ మంజునాథ్



**కోసిగి. నవంబర్29 (నవభూమి)** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచితులకు మీ వ్యక్తి గత వివరాలు ఇచ్చి మోసపోవద్దని కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై చంద్రమోహన్ లు అన్నారు.శు క్రవారంనాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గారి ఉత్తర్వులు మేరకుకోసిగిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సైబర్ నేరాలపై అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు .మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో సైబర్ నేరాలు ఎక్కువుగా జరుగుతున్నవి కావున ప్రజలు ఎవరిని నమ్మి మోస పోవద్దని వారు సూచించారు.ఈ సందర్భంగా కోసిగిలోని తహశీల్దార్ కార్యాలయం లో నూ , సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు, కోసిగి ప్రభుత్వ ఆసుపత్రి నందు మరియు కస్తూర్బా పాఠశాల నందు నందు సైబర్ నేరాలు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించి వ్యక్తులు ఎవరి వ్యక్తిగత వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని,తెలిపారు అలాగే లోన్ యాప్ లపై అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింక్స్ పై అనవసరంగా క్లిక్ చేయద్దని, మిమ్మలను అరెస్ట్ చేస్తామని ఫేక్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది..అలాగే కోసిగి మండలంలోని గ్రామాలలో సైబర్ నేరలా పై కరపత్రాలు పంచడం కూడా జరిగింది. అక్కడక్కడ కరపత్రాలు గోడలు కి అంటించడమైనది. ఈ కార్యక్రమం లో సిబ్బంది అందరు పాల్గొన్నారు

## అంబులెన్స్ ఓనర్స్‌కు రవాణా శాఖ

# సీరియస్ వార్నింగ్



## రైతుల నుంచి సేకరించిన పాలకు ధరను పెంచాలి: సిపిఎం

### డిసెంబరు 2న విశాఖ డైరీ ముట్టడి జయప్రదం చేయండి



**మాడుగుల నవంబర్ 29 నవభూమి** గ్రామం లోని విశాఖ డైరీ పాల రైతులతో శుక్రవారం పాల కేంద్రం వద్ద కరపత్రాలు పంచుతూ పాలు కేనలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఇరట నరసింహ మూర్తి రైతులు తో మాట్లాడుతూ విశాఖ విజయ డైరీ అర్ధాంతరంగా ఆవు పాల కు మూడు రూపాయలు రేటు తగ్గించిందని దీనిని పెంచాలని గత నెల 29వ తేదీని డైరీ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా జరిపామని మరియు నాలుగు జిల్లాల్లో గల ఎమ్మెల్యేలకు, మంత్రులకు, జిల్లా కలెక్టర్లకు దరఖాస్తులు ఇచ్చామని ఈ నేపథ్యంలో అసెంబ్లీలో పెద్ద చర్చ జరిగిందని ,హౌస్ కమిటీ వేయడానికి ఎమ్మెల్యేల తీర్మానం చేశారని అయినా డైరీ యాజమాన్యం తగ్గించిన పాల ధర ను పెంచలేదని దీనికి నిరసనగా డిసెంబర్ 2 న గాజువాక వద్ద విశాఖ డైరీ ముట్టడి చేయడానికి రైతులు కదలాలని, పాలు ధర పెంచుకోవడమే కాకుండా బోనస్ సాధించాలని , మినప, మొక్కజొన్న పొట్టు, నూకలు ,చిట్టూ, తవుడు దాన ధరలు పెరుగుతూన్నాయి.రైతుల నుండి సేకరించిన పాల ధర తగ్గించి డైరీలు అమ్మే పాల ఉత్పత్తులు ధరలు పెంచుతున్నారు. ఇది అత్యంత దుర్మార్గం , తగ్గించిన పాల ధర వెంటనే పెంచాలని జరిగే ఆందోళనలో , పాల రైతులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోకల అప్పారావు , పుట్టా వెంకటరమణ , పులిగ సంజీవి , యడ్ల అప్పారావు , వేపాడ జగ్గారావు పాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోపన్నపాలెం కోదండ రామాలయ నిర్మాణానికి మాగంటి చందనా చౌదరి లక్ష విరాళం

### కోదండ రామాలయానికి కొబ్బరికాయ కొట్టి పున : ప్రారంభించిన మండల అధ్యక్షుడు మిల్లు బాబు

**దెందులూరు నవంబర్ 29 నవభూమి** దెందులూరు మండలంలోని గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణ కార్యక్రమం లో బాగంగా పూజా కార్యక్రమము చేసిన దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు ) కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు . గోపన్న పాలెం బూత్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ. ఏనుగు కేబుల్ శీను. బజారు గణేష. బొర్రా చందు. తోపాటు జనసేన నాయకులు మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆలయ నిర్మాణానికి గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి తారకదుర్గ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ దంపతుల కుమార్తె తన వంతు సహాయముగా గోపన్న పాలెం లోని కోదండ రామాలయ గుడికి నిర్మాణ పనులు నిమిత్తం మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు గారి కుమార్తె మాగంటి చందన చౌదరి రూ లక్ష రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ కి ఇచ్చారు.





### అంబులెన్స్ ఓనర్స్‌కు రవాణా శాఖ

# సీరియస్ వార్నింగ్

- ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- మానవతా దృక్పథంతో ఆలోచించాలి
- ఏలూరుజిల్లా ఉపరవాణాశాఖ అధికారి షేక్ కరీం



**దెందులూరు నవంబర్ 29 నవభూమి** ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అధిక డబ్బుల కోసం రోగుల బంధువులను పట్టిపీడిస్తున్న అంబులెన్స్ యాజమాన్యాల ఆట కట్టించేందుకు ఏలూరు రవాణాశాఖ కఠిన చర్యకు సిద్ధమైంది. ఏలూరు జిల్లా ఉప రవాణా శాఖ అధికారి షేక్ కరీం అంబులెన్స్ ఓనర్లు మరియు డ్రైవర్లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం అంబులెన్స్ ఓనర్స్ మరియు డ్రైవర్లతో వారి యూనియన్ నాయకులతో జిల్లా ఉప రవాణా శాఖ అధికారి షేక్ కరీం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. భీమారావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసీ షేక్ కరీం మాట్లాడుతూ ఎన్నో అనారోగ్య సమస్యలతో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువుల వద్ద మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు చేర్చే విషయంలో అధిక డబ్బులు డిమాండ్ చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడిచే అంబులెన్స్ యాజమాన్యాల కఠిన చర్యలు తీసుకుని వారి లైసెన్సులు రద్దు చేస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మానవతా దృక్పథంతో ఆలోచించి రోగుల వద్ద డబ్బులు దండుకునే విధానాన్ని మార్చుకోవాలని రవాణా శాఖ నిబంధనలు పాటిస్తూ రోగులను గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా అంబులెన్స్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రవాణా శాఖ అనుమతులు లేకుండా లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.భీమారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి ప్రసాద్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శేఖర్, అసిస్టెంట్ మోహన్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ జమీర్ మరియు అంబులెన్స్ యాజమాన్యాల ప్రెసిడెంట్, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముతో తంటాలు పడుతున్న ప్రజానీకం









**కుకునూరు విలేకరి(నవభూమి) నవంబరు 29:-** బుర్గంపాడు నుండి కుడుములుపాడు వరకు జరుగు రోడ్డు నిర్మాణం నాసిరకంగా ఉందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కుకునూరు నుండి కుడుములుపాడు వరకు 38 కి.మి ఉన్న రోడ్డు నిర్మాణం తవ్వకాలు చేయుచున్నారు. అందులో రోడ్డు తవ్వకంలో పైపైన రోడ్డు తవ్వి పక్కన మట్టి రోడ్డుకు ఇరువైపులా పోయడంతో రోడ్డు లోతు గా తవ్వినట్లు కవర్ చేస్తున్నట్లు వాహనదారులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా తవ్విన చోట నీళ్ళు చల్లే ప్రక్రియ చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డు కనబడక నానా అవస్థలు పడుతున్నారు.రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఉదయం,సాయంత్రం తమ పిల్లల్ని స్కూలుకి తీసుకెళ్లే క్రమంలో రోడ్డుపై లేచే దుమ్ము వలన పిల్లలకు గాలి పీల్చుకోవడం ఇబ్బంది అవుతుందని చిన్నారుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గ్రామాలలో గ్రామ ప్రజలు రోడ్డుపై లేచి దుమ్ము వలన ఇళ్లల్లో చాలా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇళ్ళు తరుచు శుభ్రం చేసుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి, తవ్విన రోడ్డుపై నీళు ళ్ళ చల్లే ప్రక్రియ చేపట్టాలని గ్రామ ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కోరుకుంటున్నారు.

## యువత చెడు వ్యసనాల జోలికి వెళ్ళవద్దు



**దెందులూరు నవంబర్ 29 నవభూమి** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినం 1వ తేదీ డిసెంబర్ ప్రతీ సంవతరం ప్రజలకు అవగాహన కల్పించేదుకు అనేక కార్యక్రమములు నిర్వహిస్తూన్నారు.ఆ కార్యక్రమాలలో బాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో 9,10 తరగతులు మరియు ఇంటర్ తరగతుల విద్యార్ధిని విద్యార్ధులకు "హెచ్. ఐ. వి/ఎయిడ్స్ అంశముపై" పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో మొత్తం 81 మంది విద్యార్ధిని విద్యార్ధులు వివిధ స్కూల్ మరియు కాలేజ్ ల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రామాన్ని ఉద్దేశించి డా. ఎమ్. నాగేశ్వర రావు, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి వారు మాట్లాడుతూ యువత హెచ్.ఐ.వి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు . పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్ధిని విద్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమములో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి. బాలాజి, జిల్లా ప్రొగ్రాం అసిస్టెంట్ యస్. విజయలక్ష్మి , ఎన్ .జి.ఒ కొత్తపల్లి వినోద్ కుమార్. తదితర సిబ్బంది పాల్గొన్నారు..

## దెందులూరులో సెమీ క్రిస్మస్ వేడుకలు



**దెందులూరు.నవంబరు 29 నవభూమి** దెందులూరు గ్రామానికి. చెందిన పెనియేలు ప్రార్ధన మందిరం సంఘ సభ్యులు సంఘస్తులు. దెందులూరు రైస్ మిల్లు అధినేత. ప్రముఖ పారిశ్రామికవేత్త బత్తిని సోమరాజు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత చిన్నారులు సంఘస్తులు గ్రామంలో క్యాండిల్ ర్యాలీ చేశారు.. క్రిస్మస్ కేకులు కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఉపాధ్యాయులకు ఎస్ఎల్డిపి రద్దు చేయాలి

**దెందులూరు.నవంబరు 29. నవభూమి** విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ కార్యక్రమం స్కూల్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఎస్ ఎల్ డి పి వెంటనే రద్దు చేయాలని మినిమం టైం స్కేల్ టీచర్ల సంఘంఏలూరు జిల్లా అధ్యక్షులు తోట ఎడ్వర్డ్ డిమాండ్ చేశారు . శుక్రవారం మండలంలోని సీతంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలవంతపు శిక్షణ ఇవ్వకూడదన్నారు. అనేకమంది ఉపాధ్యాయులకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వానికి అనేకసార్లు ఈ శిక్షణ రద్దు చేయాలని కోరిన స్పందించలేదన్నారు. మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబంలో అర్హత గల వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### సీఎంఆర్ఎఫ్‌లో అర్బన్ నియోజకవర్గానికి

# సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- 5మంది బాధితులకు 8 లక్షల 28 వేల రూపాయల చెక్కులు పంపిణీ
- పార్టీలు చూడకుండా లబ్ధిదారులకు డబ్బు ఇస్తున్న ప్రభుత్వమిది.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంత పురం నవంబర్ 29 నవభూమి** పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరిస్తున్నారని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 5మంది 8లక్షల 28వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వివిధ జబ్బులతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించకుండా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఈ సాయం అందింది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ విషయంలో ముఖ్యమంత్రి చాలా ఉదారంగా సాయం చూస్తున్నారని.. ఎవరికి కష్టం ఉందన్నా వెంటనే డబ్బు ఇస్తున్నారన్నారు. ఇప్పటి వరకు మొత్తం 27మందికి 45లక్షల 45వేల రూపాయలు అందించారన్నారు. పేద వారి ఆరోగ్యం విషయంలో కానీ.. పథకాలు అందించడంలో కానీ పార్టీలు చూడటం లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, టిడిపి నాయకులు డాక్టర్ హరి, తమ్మినేని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలు

# తాగునీటి కష్టాలు ఎదుర్కొన్నారు

- ముద్దలాపురం వద్ద 16ఎం.ఎల్.డి కెపాసిటీ వాటర్ ప్లాంట్ ట్రైల్ రన్ ప్రారంభం
- 2017లో సీఎం చంద్రబాబు 16ఎం.ఎల్.డి ప్లాంట్ మంజూరు చేశారు
- కూటమి వచ్చిన ఐదు నెలల్లోనే ప్లాంట్ పూర్తి చేశాం:ఎమ్మెల్యే దగ్గుపాటి
- గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా పనులు జరగలేదు
- ఎమ్మెల్యేదగ్గుపాటిప్రసాద్ ఆగ్రహం



**అనంతపురం నవంబర్ 29 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని పలు కాలనీల ప్రజలు వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన తాగునీటి కష్టాలు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరానికి తాగునీటి సరఫరా చేసే ముద్దలాపురం వాటర్ ప్లాంట్ వద్ద 16 ఎం.ఎల్.డి. ప్లాంట్ ట్రయల్ రన్ ను ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ట్రైల్ రన్ ను పరీక్షించారు. ప్లాంట్ నిర్మాణ పనులు.. నీటి శుద్ధి తదితర వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. గతంలో నగర జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి.. ప్రస్తుతం 61ఎం.ఎల్.డీకి అదనంగా 16ఎం.ఎల్.డి ప్లాంట్ ను మంజూరు చేశారని ఈ సందర్భంగా దగ్గుపాటి తెలిపారు. 2017 టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 16 కోట్ల రూపాయలతో ఈ పనులు చేపట్టారని వివరించారు. అయితే గత ఐదేళ్లలో ఈ పనులు ముందుకు సాగలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఈ పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం 23డివిజన్లకు ప్రతి రోజు తాగునీరు అందుతోందని.. మరో 27డివిజన్లకు రోజు మార్చి రోజు తాగునీరు వస్తోందన్నారు. ఇక నుంచి ప్రతి డివిజన్ లోనూ ప్రతిరోజు తాగునీరు అందుతుందన్నారు. ఇప్పటికే ఉన్న 61ఎం.ఎల్.డి.తోపాటు ఇప్పుడు అందుబాటలోకి వచ్చిన 16ఎం.ఎల్.డి ద్వారా మొత్తం అనంతపురం నగరంతో పాటు నారాయణపురం పంచాయతీ దాహార్తిని తీరుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న మోటర్ల మరమ్మతులు ఇతర సమస్యల్ని అధిగమించి.. నిరంతరాయంగా తాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీరింగ్ అధికారులు నరసింహ, రాధాకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు నలబోలు మధు రాయల్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్ బాబు, బీసీ సంఘం నాయకుడు జోగి రాజేంద్ర, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, బండి కాశీ విశ్వనాథ్, తమ్మినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్నారు రోడ్డు రూపు రేఖలు

## శ్రీరామవరం వద్ద పనులు పరిశీలిస్తున్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని



**దెందులూరు.నవంబరు 29 నవభూమి** గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయంగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ 22 కోట్ల రూపాయలతో నియోజకవర్గం లోని గుంతల రోడ్లను సరి చేసేందుకు నిధులు విడుదల చేయడంతో పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో దెందులూరు శ్రీరామవరం ద్వారకాతిరుమల రహదారి పనులు శరవేగంతో జరుగుతున్నాయి ఈ పనులను దెందులూరు మండల మాజీ వైస్ ఎంపీపీ మరియు దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.గ్రామంలో దెందులూరు నుంచి ద్వారకా తిరుమల వరకు తారు రోడ్లు మరియు సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు.చింతమనేని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శ్రీరామవరం గ్రామంలో మోతుకూరి నాని గారు దగ్గరుండి చేయిస్తున్నారు.నాణ్యతతో పనులను చేయిస్తూన్నారు

# డిసెంబర్ 14న మాలల ఆత్మీయ సమ్మేళనం

## మార్చిన తేదీ ప్రకటించిన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

**అమలాపురం (నవభూమి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఉద్యమం నాయకులు ప్రసంగంలో సమయాభావం లేకపోవడం వాతావరణ పరిస్థితులు కొన్ని అనువార్య కారణాల వలన డిసెంబర్ 7వ తేదీన ప్రకటించిన మాలల ఆత్మీయ సమ్మేళనం డిసెంబర్ 14న జిల్లా కేంద్రం అమలాపురంలో నిర్వహిస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 22 మండలాల మాల ముఖ్య నేతలు ప్రకటించారు శుక్రవారం స్థానిక ఈదరపల్లి అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో జంగా బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాల ముఖ్య నేతలు హాజరయ్యారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిబి లోక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 మండలాలలో ఉన్న మాలలు అందరూ ఐక్యంగా డిసెంబర్ 14వ తేదీన మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి అందులో మాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాలలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇసుకపట్ల రఘుబాబు గెడ్డం సురేష్ బాబు రేవు తిరుపతిరావు పొలమూరి మోహన్ గొల్లపల్లి డేవిడ్ రాజు నెల్లి లక్ష్మీపతి సాపే బాల రవి నెల్లి వెంకటరమణ చింత రాజబాబు బత్తుల మురళి వై వి కోట రామ్మోహన్రావు బొంతు మణిరాజ్ పమ్మి తాతాజీ వట్టి నాగేశ్వరావు మెండి సురేష్ దాసరి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు



## సూపర్ సిక్స్ పథకాలు

# 10 శాతం కూడా అమలు కాలేదు

- వైసీపీఅధినేత జగన్మోహన్‌రెడ్డి విద్యుత్పత్తిలో రెండు లక్షల కోట్లు ఆదా
- ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడి పై విమర్శలు చేయడం తగదు
- రాప్తాడు వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- ఎన్డీఏ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది




**అనంతపురం బ్యూరో నవంబర్ 29 నవభూమి** ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాకముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అనేక హామీలు ఇచ్చారని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తి కావొస్తుందని అయితే సూపర్ సిక్స్ పథకాల్లో 10% కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసిపి నేత రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. శుక్రవారం అనంతపూర్ నగరంలోని రెండవ రోడ్ లోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు కావాలంటే ఏడాదికి 74 వేల కోట్లు నిధులు అవసరమని అయితే బడ్జెట్లో 7400 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి అదానితో కలిసి 1000 కోట్లు డబ్బులు పంచారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడమే టిడిపి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 10.70 పైసలతో విద్యుత్పత్తిని కొనుగోలు చేస్తే 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పవర్ ప్లాంట్ విద్యుత్ సంస్థల సహకారంతో 2.49 పైసలకె విద్యుత్పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేసి రెండు లక్షల కోట్ల మిగిలించడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం జరిగింది అన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టరేట్ లో జరిగిన డిఆర్సి మీటింగ్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని చెప్పడం జరిగిందన్నారు. అయితే 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని అప్పుడు కేవలం 100 కోట్లు మాత్రమే మిగిల్చారని అయితే 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉందని 7900 కోట్లు కొత్తగా ఏర్పడి కూటమి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది అన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని చెప్పడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు, 13 పోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందని ఇది అభివృద్ధికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. అనంతపురం జిల్లాకు హంద్రీనీవా కు ఇతర ప్రాజెక్టులకు ఎనిమిది వేల కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టులు పూర్తి కావడంతో పాటు, హంద్రీనీవా కాల్వ వెడల్పు చేయడం ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు నీరు పుష్కలంగా ఇవ్వచున్నారు. అనంతపూర్ జిల్లాకు 80 టీఎంసీల నీరు అవసరమని తద్వారా అనంతపురం జిల్లాకు మడకశిర బ్రాంచ్ కెనాల్కు నీరు ఇవ్వడంతోపాటు హిందూపురం ప్రాంతానికి కూడా నీరు వదలవచ్చు అన్నారు. హంద్రీనీవా, హెచ్ ఎల్ సి ద్వారా , అలాగే వర్షాకాలంలో సముద్రంలోకి వెళ్లే వృధా నీరును గండికోట రిజర్వార్కు 12 టీఎంసీల నీటిని తీసుకెళ్లి అలాగే పోతిరెడ్డి పాడు గండికోటకు తీసుకెళ్లి అలాగే కాలువ వెడల్పు ద్వారా గాలేరి నగరి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీటిని తీసుకుపోవచ్చు అన్నారు. ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేస్తే రైతులకు సాగునీరు ఇవ్వడంతోపాటు తాగునీరు కూడా ఇవ్వొచ్చన్నారు. ప్రభుత్వం స్పందించి ఇరిగేషన్ కు నిధులు కేటాయిస్తే అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయొచ్చు అన్నారు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ మాని అభివృద్ధి సంక్షేమం వైపు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగ జాతర

- టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు

**అనంతపురం నవంబర్ 29 నవభూమి** శింగనమల నియోజక వర్గం బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం లో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కు చెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫర్ తో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు వచ్చాయి. డిజిటల్ ఆఫర్ తో 21 మందికి సంవత్సరానికి రూ.7 లక్షల ప్యాకేజ్ తో, నింజా ఆఫర్ తో 115 మందికి సంవత్సరానికి రూ. 3 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే చదువే మార్గమన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని మరి కొంతమంది విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఐజూ%)లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది.విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు ఉద్యోగం సాధించడానికి కృషి చేసిన ఎస్ఆర్ఐటి యాజమాన్యానికి, బోధకులకు ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి





# నేడు పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి: ఎంపిడిఓ



**మాడుగుల నవంబర్ 29 నవభూమి:** మండలం లోని నేడు డిసెంబర్ నెల పెన్షన్ పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ కె.అప్పారావు తెలిపారు. మండలం లోని 11,674 మంది పెన్షనర్లకు శనివారం ఉదయం 6 గంటలకే ఫించన్ అందజేస్తామని చెప్పారు.మండలం లోని పెన్షన్ లబ్ధి దారులకు 5 కోట్ల 7 లక్షల 31 వేల 500 రూపాయలు విడుదల అయినట్లు ఆయన తెలిపారు.ఇవి కాకుండా మండలం లోని గత నెలలో పెన్షన్ పొందని 121 లబ్ధి దారులకు ఈ నెల తో కలిపి రెండు నెలల పెన్షన్ అందజేస్తామని ఆయన అన్నారు.మండల లోని 156 మంది కార్యదర్శులు , సచివాలయం సిబ్బంది పెన్షన్ పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

# తాటిపర్తి చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ శ్రావణి

### గంజాయి రవాణపై గట్టి నిఘా ఉంచాలి



**మాడుగుల నవంబర్ 29 నవభూమి:** మండలం లోని తాటి పర్తి చెక్ పోస్ట్ ను అనకాపల్లి జిల్లా డీఎస్పీ ఎం.శ్రావణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ నుంచి వచ్చే గంజాయి రవాణా పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని , ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. వాహనాలను ఏవిదంగా తనిఖీ చేయాలో అవగాహన కల్పించారు.ముఖ్యంగా గంజాయి రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాడుగుల ఎస్ఐ నారాయణ రావు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి రాయితీ రుణాలను మంజూరు చేయాలి

**బాపట్ల నవభూమి–:** బీసీల అభ్యున్నతికి కేటాయించిన నిధులను అర్హులైన వారికి రాయితీ రుణాలను మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో శుక్రవారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాయితీ రుణాలపై అన్ని కులసంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రకాశం,బాపట్ల జిల్లాల బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలోని అన్ని కులాలకు రాయితీ రుణాలను ఇవ్వడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. 2875 మందికిపైగా రాయితీ రుణాలను మంజూరు చేయటానికి రూ.47.60 కోట్లు ప్రభుత్వం నిధులు కేటాయించిదన్నారు.52 రకాల యూనిట్లు ఏర్పాటుకు నివేదిక రూపొందించమన్నారు.అయితే బీసీల అభ్యున్నతికి నూతన యూనిట్లు ఏర్పాటుకు కులాల వారీగా సూచనలు,సలహాలను వారు సేకరించారు.2025 జనవరి 15లోపు రాయితీ రుణాలు పొందటానికి దరఖాస్తులను చేసుకోవాలని ఆయన కోరారు.అర్హులైన వారు యువతకు ప్రభుత్వం ప్రాధాన్యనిస్తుందన్నారు.ధరఖాస్తులు చేసుకుంటే త్వరితన నిధులు కేటాయిస్తామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య,కార్యదర్శి మారం రవికుమార్,బాపట్ల జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.



## చదువుతోనే ప్రతి విద్యార్థికి

# బంగారు భవిష్యత్తు

- ◆ ఘనంగా కోసిగి కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు
- ◆ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి







**కోసిగి.నవంబర్29(నవభూమి)** పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఉంటుందని కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి అన్నారు.శుక్రవారంనాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థుల కు స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అక్షరాస్యత లో ఎంతో వెనుక బడిన మండలమైన కోసిగి ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణ కలిగి పట్టుదలతో చదివి భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల టైమింగ్స్ ను అనుసరిస్తూ సకాలంలో కళాశాలకు హాజరై అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని పరీక్షల్లో మంచిమార్కులు సాధించాలన్నారు.అలాగే ప్రతి రోజు సాయంత్రం కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులకు కూడా ప్రతి విద్యారి తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.ఇందుకోసం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ఆదోని, ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్లతో మాట్లాడినట్లు తెలిపారు. అలాగే కళాశాల లో జరుగుతున్న ఫ్రెషర్స్ డే సందర్భంగా బాలికలు డ్యాన్స్ లు వేస్తున్నాప్పుడు సెల్ ఫోన్ లో ఎవరు వీడియోలు చిత్రీకరించవద్దని సూచించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తోటి విద్యార్థుల కేరింతల మధ్య సంబరాలు అంబరాన్ని అంటాయి ఇందులో రకరకాల డ్యాన్సులు నిర్వహించారు..ముక్యంగా బాలికలు వేసిన డ్యాన్స్ లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఫ్రెషర్స్ డే వేడుకల్లో కళాశాల అధ్యాపకులు ఉదయ్ భార్గవ్, ఈ రన్న, వెంకటేషప్ప, శాంభ శివుడు ,మద్దిలేటి, రాణా ప్రతాప్, జ్యోతి, ఆనంతమ్మ, రంగమ్మ, వివేకానందరెడ్డి, విజయశ్రీ రామాంజనేయులు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

- ◆ జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిక్కం జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి జడ రవి
- ◆ పాల్గొన్న జిల్లాకార్యదర్శి గర్జిహనుమన్న,సభ్యులు ◆ నియోజకవర్గం అధ్యక్షులుగా శావల బుజ్జిబాబు



**ఎమ్మిగనూరు నవంబర్ 29 (నవభూమి న్యూస్):** జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమల మాదిగ,ఆధ్వర్యంలో జైభీమ్ ఎంఆర్‌పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ కమిటీ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల కమిటీలను జైభీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ, జిల్లా కార్యదర్శి మాదిగ రత్నం, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి సుమల సురేశ్ మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జైభీమ్–ఎమ్మార్పీఎస్ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పెద్దముష్టి నల్లన్న మాదిగ, ఏఅబ్రాహాము, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ,ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం మాదిగ,ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు ఆదాము మాదిగ ,నాగరాజు మాదిగ,జైభీమ్ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ ఆదోని డివిజన్ అధ్యక్షులు సంధ్యపోగు ఎర్రన్న, వీరిని ఏకీభ్రంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జైభీమ్ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ మరియు గ్రామ కమిటీలను ఎన్నుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాన్ని సాధించడానికి జైభీమ్ ఎమ్మార్పీఎస్ లక్ష్యం మా వాడలో మా రాజ్యం క్రిమిలేయర్ సాధించడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలును చైతన్యవంతం చేస్తూ, ప్రతి చేతికి రాజ్యాంగాన్ని అందించి ప్రశ్నించే తత్వాన్ని నేర్పించి, 2029 ఎన్నికల్లో కొన్ని స్థానాలు ఎంపీ, ఎమ్మెల్యే లు స్థానాలు గెలవడం తథ్యమని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ పరంపోగు సురేష్ మాదిగ, జై భీమ్ ఎంఆర్పిఎస్ పూలచింత గ్రామ అధ్యక్షుడు భాస్కర్ , జై భీమ్ ఎమ్మార్పీఎస్ గార్లదిన్నె, నందవరం గ్రామ నాయకులు సుందర్ రాజు, వరాలు,పేతురు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు కార్తీక ఐశ్వర్య జ్వాలా దీపోత్సవం




**బాపట్ల నవభూమి–:** సుందరవల్లి సమేత క్షీర భవనారాయణ స్వామివారి దేవస్థానంలో కార్తీక ఐశ్వర్య జ్వాలా దీపోత్సవం శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి జరుగుతుందని బి.బాబు నాగేంద్ర తెలిపారు.మంగళ వాయిద్యాలు,వేద పారాయణం,శివ స్వామి వారి ఆశీస్సులు,జ్వాల తోరణ పూజ,కార్తీక ఐశ్వర్య జ్వాలా దిపోత్సవం,ఉమా మహేశ్వరుల పల్లకి సేవ,శాంతి మంత్రము, ప్రసాద వితరణ భక్తులందరూ పాల్గొన వలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సత్యనారాయణ,సోమ రౌతు నాగభూషణం,బెల్లంకొండ సత్యనారాయణ వివరించారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



**మాడుగుల నవంబర్ 29 నవభూమి** మండలం లోని బోయిల కొంతాడ గ్రామంలో సచివాలయాన్ని మాడుగుల నియోజక వర్గం ప్రత్యేక అధికారి , అనకాపల్లి జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు బి.మోహన్ రావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయం సందర్శించి రికార్డు లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు , పౌర సేవలు గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు.అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి , సచివాలయం సిబ్బంది తో మాట్లాడి వారి పని తీరును తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

## గురుకులంలో అటకెక్కిన చదువులు

**సీలేరు, నవభూమి** గిరిజన సంక్షేమ శాఖకు చెందిన స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులంతా సమ్మె చేస్తుండడంతో విద్యార్థులకు పాఠాలు బోధించే వారు కరవయ్యారు. ఈ పాఠశాలలో మొత్తం 21 మంది ఉపాధ్యాయులు వుండగా, వీరిలో 19 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు కావడంతో పక్షం రోజుల నుంచి బోధన పూర్తిగా కుంటుపడింది.ఎన్నో ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ విధానంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తమను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా గుర్తించాలని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో తమ పోస్టులు మినహాయించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గురుకుల పాఠశాలల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు ఈ నెల 16వ తేదీ నుంచి సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. దాదాపు రెండు వారాల నుంచి పాడేరులో ఐటీడీఏ ఎదుట నిరసన ధర్నా నిర్వహిస్తుండడంతో గురుకుల పాఠశాలల్లో బోధనపై ప్రభావం పడింది. సీలేరులోని గురుకుల పాఠశాలలో 430 మంది విద్యార్థులు వున్నారు. వీరికి విద్యను బోధించడానికి 21 మంది ఉపాధ్యాయులు వున్నారు. ఇందులో ఇద్దరు మాత్రమేన రెగ్యులర్ టీచర్లు కాగా మిగతా 19 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులే! రెండు వారాల నుంచి వీరంతా సమ్మె చేస్తుండడంతో పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. దీంతో తరగతులు జరగని పరిస్థితి నెలకొంది. ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పీరియడ్‌ల మేరకు ఆయా తరగతులకు వెళ్లి పాఠాలు బోధిస్తున్నారు.

### మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను

# ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలి

- సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఒఆనంద్
- ఆ రోజు అన్ని పాఠశాలలో సహపంక్తి బోజనాలు ఏర్పాటు చేయాలి
- తల్లిదండ్రులకు పాఠశాలలతో అనుబంధం పెరగాలి



**నెల్లూరు,నవంబర్ 29,(నవభూమి):**:పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలల వైపు అడుగులు వేసేందుకు డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ఉత్సవ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 7న పెద్ద ఎత్తున నిర్వహించే తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశంనకు సంబంధించి జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు గురించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాల నందు డిసెంబర్ 7న తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలన్నారు.అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు కూడా ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకోవడానికి, తద్వారా వారి ఎదుగుదలకు ఎంతగానో సహాయపడుతాయన్నారు. అంతేకాకుండా పాఠశాలల అవసరాలను తల్లిదండ్రుల దృష్టికోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు ఐదవ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ఇ ఓ పి ఆర్ డి లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలను అందంగా అలంకరించాలన్నారు. ఇందుకు తగిన నిధులను అందజేస్తామన్నారు. ఆయా పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, వారి ఉపన్యాసాల ద్వారా పిల్లల్లో ప్రేరణ కలిగించే విధంగా చూడాలన్నారు. అలాగే తల్లిదండ్రుల్లోని మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించాలన్నారు. సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులను ఆహ్వానించడానికి పిల్లలతోనే ఆహ్వాన నోటీసులను తయారు చేయించాలని, ఇందుకు అవసరమైన కార్డులు , కలర్ పెన్సిళ్లు, స్కెచ్ పెన్సు తదితర వస్తువులను విద్యార్థులకు ముందుగానే అందజేయాలన్నారు. పిల్లలతో చేయించే ఈ ఆహ్వాన నోటీసు తయారీను జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకే రోజున, ఒకే సమయంలో నిర్వహిస్తే బాగుంటుందన్నారు.వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల తల్లిదండ్రులను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆహ్వానించాలని సంక్షేమ అధికారులకు సూచించారు. దాంతోపాటు ఉపాధ్యాయులు సైతం మెసేజ్, ఫోన్ కాల్ ద్వారా ఆయా తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు. వివిధ శాఖల అధికారులతో కూడిన కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి, ఆయా వివరాలను సంబంధిత వెబ్ సైట్ లో నమోదు చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కలెక్టరేట్లో సంబంధిత శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయాలన్నారు. మంత్రులు, శాసన సభ్యులు హాజరవుతారని కనుక ప్రతి మండల స్థాయి అధికారి, ఇతర అధికారులు పాఠశాల కమిటీలు ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ఆ రోజు పాఠశాలలో సహ పంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ జె. ఉదయభాస్కర్ రావు, డిఇవో ఆర్.బాలాజీ రావు , సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి,సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు,జడ్పి డిప్యూటీ సిఇఓ మోహన్ రావు, డి యం హెచ్ ఒ డా. పెంచలయ్య, ఐ టి డి ఎ పిఒ పరిమళ,బిసి వెల్ఫేర్ ఇంచార్జి అధికారి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

### పది రోజుల్లోగా రీసర్వే గ్రామసభల

# దరఖాస్తులు పరిష్కరించాలి

- రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు,నవంబర్ 29,(నవభూమి):**:రీసర్వే సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను పది రోజుల్లోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కావలి, కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేలో రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడం, విస్తీర్ణం తేడా రావడం వంటి పలు రీ సర్వే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ఎఫ్ ల్కెన్ సర్వే,పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్‌లో పెండింగ్ ఉండకూడదన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు.అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, కావలి ఆర్డీవో వంశీకృష్ణ, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.



# మైనర్ బాలికను వేధిస్తున్న ఓ ఆకతాయిని అదుపులోనికి తీసుకున్న కృష్ణా జిల్లా శక్తి టీమ్

**ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఆకతాయి చర్యలను అరికట్టడంలో సత్ఫలితాలను అందిస్తున్న శక్తి టీమ్స్**



**గుడివాడ–నవభూమి:** కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపిఎస్ నేతృత్వంలో మహిళలు మరియు చిన్నారుల భద్రతను మెరుగుపరచడానికి ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ వారి భద్రతను పెంపొందించడంలో మరియు వారి ఆత్మస్థైర్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రత్యేకంగా పనిచేస్తున్నాయి. గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఒక మైనర్ బాలికను వేధిస్తున్న ఓ ఆకతాయిని శక్తి టీమ్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. శక్తి టీమ్ %–% 8 సభ్యులు కె. స్వాతి మరియు జి. స్వర్ణలత సంఘటన స్థలానికి చేరుకొని, వేధింపులు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం జిల్లాలోని మహిళా భద్రతకు, చిన్నారుల రక్షణకు శక్తి టీమ్స్ నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మరియు ఆకతాయి చర్యలను అరికట్టడంలో శక్తి టీమ్స్ సత్ఫలితాలను అందిస్తున్నాయి. ఈ ఘటన ద్వారా శక్తి టీమ్స్ తమ ప్రతిష్టను మరింత బలపరచాయి. ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులు, పోలీసు శాఖపై మరింత విశ్వాసంతో ముందుకు సాగేలా చేస్తున్నాయి. "మహిళల భద్రతపై శక్తి టీమ్స్ చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయమైనది. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను డయల్ 112 ద్వారా తెలియజేయాలని, పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటారని నమ్మకం ఉంచాలి" అని ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపిఎస్ గారు తెలిపారు. అదేవిధంగా శక్తి టీమ్స్ బాధ్యతాయుతమైన పనితీరుతో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఉక్కు సంకల్పం!

**అనకాపల్లి నవభూమి** కూటమి ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానంతో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల ఆకర్షణ కోసం శరవేగంగా అడుగులు వేస్తున్నది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేలా ప్రణాళిక అమలు చేస్తున్నారు. విశాఖ–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా నక్కపల్లి మండలంలో గతంలో ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి జరుగుతోంది. నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, డీఎల్ పురం, వేంపాడు, బుచ్చిరాజుపేట, చందనాడ గ్రామాల పరిధిలో ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో ఆర్సెలర్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్ ఉమ్మడి ఆధ్వర్యంలో 17.8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ ఉక్కు కర్మాగారం ఏర్పాటు కానున్నది. తొలిదశ ప్రాజెక్టుకు అవసరమైన 2,200 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టౌన్‌షిప్ ఏర్పాటు కోసం వేంపాడు, నెల్లిపూడి, ఉద్దండపురం గ్రామాల్లో మరో 440 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రెండు దశల్లో ఏర్పాటు కానున్న ఉక్కు కర్మాగారానికి మొత్తం రూ.1,47,596 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. మొదటి దశలో రూ.80 వేల కోట్ల పెట్టుబడితో ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నారు.




## హంగు ఆర్భాటాలకు దూరంగా,సామాన్య ప్రజానీకానికి అతిదగ్గరగా

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన

- నేమకల్లులో రాష్ట్రముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం నవంబర్ 29 : నవభూమి** రాయదుర్గం నియోజవర్గం బొమ్మనహాల్ మండలం, నేమకల్లు గ్రామానికి ఈనెల 30వ తేదీన శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న సందర్భంగా శుక్రవారం నేమకల్లు గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని, ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని, నేమకల్లులో గ్రామసభ నిర్వహించే ప్రాంతంలో ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక %ఢ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాదు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 30వ తేదీన శనివారం రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతినెలా ఒక గ్రామానికి పర్యటన చేసుకుంటూ హంగు ఆర్భాటాలకు దూరంగా, సామాన్య ప్రజానీకానికి అతి దగ్గరగా, మరీ ముఖ్యంగా ఆ గ్రామస్తులతోటే ముఖాముఖి ఏర్పాటు చేసుకుని గ్రామస్థాయిలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకున్న సమస్యలు వినేందుకు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం ఇది అన్నారు. గతంలో ముఖ్యమంత్రుల పర్యటనలు అంటే వందల సంఖ్యలో బస్సులు ఏర్పాటు, వేల సంఖ్యలో డ్వాక్రా మహిళలను తరలించడం, పెద్దఎత్తున ఆర్భాటాలు జరుగుతుండేవని, ఆర్భాటాలకు భిన్నంగా ఆ గ్రామ చావడిలోనో, రచ్చకట్ట వద్ద, దేవాలయంలోనో ఒక సామాన్యంగా ఏర్పాటు చేసుకుంటున్న ఈ కార్యక్రమం ఇప్పటిదాకా విజయవంతంగా నడుస్తోందన్నారు. అయితే ముఖ్యమంత్రి ని చూడాలి, కలవాలని అనేకమంది పక్క గ్రామాల వారు కూడా వస్తూ ఉంటే వారిని రావద్దు అని చెప్పడానికి ఇబ్బందిగానే ఉందని, అయితే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి తెలుసుకోవాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం





పార్టీ వచ్చిన తర్వాత చెప్పినట్టుగానే మొదటి నెలలోనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, పెన్షన్లను మొదటి నెలలోనే ఏడు వేల రూపాయల ఇవ్వడం, తర్వాత 4,000 రూపాయలు ఇవ్వడం జరుగుతోందన్నారు. అభివృద్ధి మీద కూడా దృష్టి పెట్టామని, రాష్ట్రవ్యాప్తంగా రహదారులను గత ఐదేళ్లలో నిర్లక్ష్యం చేయడం జరిగిందని, ఎక్కడ గుంతలు లేకుండా జనవరిలోపు గుంతలన్నీ పూడ్చాలనే దానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. తాగు, సాగునీరు ప్రాజెక్టులకు సంబంధించి జిల్లాకు ప్రధానంగా ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులపై రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపించారని, స్పష్టమైన మార్గదర్శకాలని కూడా ఇవ్వడం జరిగిందని, త్వరలోనే అమలులో చూస్తామన్నారు. మాది ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు. రాయదుర్గం నియోజకవర్గంను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం కోసం బైరవానితిప్ప ప్రాజెక్టు, లేక హెచ్.ఎల్.సిలో ఉన్న రిపేర్లు, రహదారులు, ఇతర అనేక ప్రాజెక్టుల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్పష్టంగా, నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు వసంత బాబు, కేశవ నాయుడు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న ఫార్మా కంపెనీలు

**విశాఖపట్నం నవభూమి** ఉమ్మడివిశాఖజిల్లాలోని ఫార్మా కంపెనీలలో ప్రమాదాలకు అంతులేకుండా పోతోంది. భారీ ప్రమాదాలు జరిగి పెద్ద సంఖ్యలో కార్మికులు చనిపోతున్నా అధికారులు కఠిన చర్యలు చేపట్టడం లేదు. చనిపోయిన వారికి నష్టపరిహారం ఇచ్చేస్తే సమస్య పరిష్కారం అయిపోయినట్టుగా భావిస్తున్నట్టున్నారు. అందుకే యాజమాన్యాల నిర్లక్ష్యానికి చెక్ పెట్టలేకపోతున్నారు. ఉమ్మడి జిల్లాలోని రాంకీ ఫార్మాసిటీలో 100, అచ్యుతాపురం సెజ్‌లో 210 పరిశ్రమలు ఉన్నాయి. ఇవికాకుండా నక్కపల్లిలో హెటిరో డ్రగ్స్ కంపెనీ ఉంది. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీలో మూడు నెలల క్రితం భారీపేలుడు సంభవించి 17 మంది చనిపోయారు. దీనిపై అన్ని శాఖల అధికారులు హడావుడి చేశారు. కూటమి నేతలు పరామర్శలకు క్యూకట్టారు. ప్రమాదం ఎలా జరిగిందో తేల్చడానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించింది. మూడు నెలలు అవుతోంది. ఇప్పటివరకూ నివేదిక ఇవ్వలేదు. అంత భారీ ప్రమాదాన్ని కూడా అధికారులు తేలిగ్గా తీసుకోవడం, యాజమాన్యంపై కఠిన చర్యలు లేకపోవడం వల్ల మిగిలిన సంస్థలు కనీస జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదు. ఈ ఏడాది ఆగస్టు 21న ఎసెన్షియాలో ప్రమాదం జరగ్గా, ఆ మరుసటిరోజే సినర్జిస్‌లో ప్రమాదం చోటుచేసుకుని మరో నలుగురు చనిపోయారు. ఆతరువాత రాంకీ ఫార్మాసిటీలో కూడా ప్రమాదం జరిగితే గుట్టుగా ఉంచి రెండు రోజుల వరకూ బయటకు తెలియనివ్వలేదు. తాజాగా ఠాగూర్ కంపెనీలో ప్రమాదకరమైన హైడ్రోక్లోరిక్ వాయువు లీకై గురువారం నాటికి ఇద్దరు మరణించారు.